క్లుప్తంగా

ప్రభుత్వ పాఠ్యపుస్తకాల తనిఖీ



పాఠ్యపుస్తకాలు తనిఖీ చేస్తున్న భాస్కరరావు

పాలకొల్లు సెంట్రల్: జిల్లా ప్రభుత్వ పాఠ్య పుస్తక విక్రయ కార్యాలయం అధికారి టి.భాస్కరరావు బుధవారం ఆకస్మికంగా ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా ప్రతి విద్యార్థికి పాఠ్య పుస్తకాలు అందాయా? లేదా? అని పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే పాఠ్యపుస్తకాలు వర్క్ బుక్స్ తప్పనిసరిగా అందించాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయపూడి భవానీ ప్రసాద్, రిసోర్స్ పర్సన్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా లక్ష రుద్రాక్షాభిషేకం



ఇలపర్రు నీలకంఠేశ్వరుడికి లక్ష రుద్రాభిషేకం నిర్వహిస్తున్న దృశ్యం

పెనుగొండ: కార్తీక మాసం సందర్భంగా బుధవారం ఇలపర్రులోని నీల కంఠేశ్వర స్వామికి లక్ష రుద్రాక్షల అభిషేకం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఇలపర్రు క్షత్రియ యూత్ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు పెద్దింటి రాంబాబు, నేతృత్వంలో వాడపల్లి రవితేజ, పెద్దింటి దత్తు బ్రహ్మత్వంలో పూజలు అభిషేకాలు నిర్వహించారు. పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వడలిలో

వడలిలోని అగస్తేశ్వర స్వామి ఆలయం వద్ద మట్టిలింగాలు రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం శివ నామస్మరణతో సహస్ర దీపాలంకరణ చేసారు. భక్తుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వైఎన్ కళాశాలలో పుస్తకావిష్కరణ



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

నరసాపురం: వైఎన్ కళాశాలలో ఎంబీఏ విభాగంలో పనిచేస్తున్న ప్రొఫెసర్ అందే వెంకటరమణ బీకామ్, బీబీఏ, ఎంకామ్ విద్యార్థులకు ఉపయోగంగా ఉండే అంశాలతో ఆర్గనైజేషనల్ బిహేవియర్ అండ్ మేనేజ్‌మెంట్ పేరుతో రాసిన పుస్తకాన్ని బుధవారం కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ చినిమిల్లి సత్యనారాయణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి పుస్తకాలు చదవడం వల్ల విద్యార్థులకు మంచి గైడెన్స్ లభిస్తుందని చెప్పారు. పుస్తకంలో విలువైన అంశాలు పొందుపరిచారని చెప్పారు. అందే వెంకటరమణ మాట్లాడుతూ పుస్తక రచనలో సహాయపడ్డ వారికి కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సీహెచ్ కనకారావు, పీజీ కోర్సుల డైరెక్టర్ నిమ్మల చింతారావు, డీన్ గంధం రామకృష్ణ పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

ఉండి: జగనన్న లేఅవుట్లలో ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలని నియోజకవర్గ ప్రత్యేకాధికారి జీవీకే మల్లికార్జునరావు అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో ఆయన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న లేఅవుట్లలోని లబ్ధిదారులంతా ఇళ్లు కట్టుకునేలా ప్రతి ఒక్కరితోనూ మాట్లాడాలని సూచించారు. 'ఆడుదాం ఆంధ్రా' కార్యక్రమంపై అధికారులు ఆయా గ్రామాల్లో తప్పనిసరిగా ప్రజలు, ,క్రీడాకారులకు అవగాహన కల్పించాలన్నారు. అనుకూలమైన ఆట స్థలాలను సిద్ధం చేయాలని సూచించారు. ఆసక్తి గల వారంతా రిజిస్ట్రేషన్‌లు చేయించుకునేలా చూడాలన్నారు. ప్రజలంతా తమ ఓటు విలువను తెలుసుకుని దానిని కాపాడుకునేలా వారికి అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే రీ సర్వే కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీవోలు కె.కొండలరావు, వాణి ప్రభాకరరావు, ఎవ్వీ భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్ పర్యటనను విజయవంతం చేయాలి

వీరవాసరం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి భీమవరం పర్యటనను విజయవంతం చేయాలని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కడలి ధర్మారావు పిలుపునిచ్చారు. పార్టీ మండల ముఖ్య నాయకుల సమావేశం బుధవారం కొణితివాడ శివారు గవరపాలెంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా దీవెన నిధులను లబ్ధిదారులకు భీమవరంలో బటన్ నొక్కి జమ చేయడం మనందరికీ గర్వకారణం అని అన్నారు. డిసెంబర్ 8వ తేదీన భీమవరంలో తలపెట్టిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పర్యటనను ప్రతి ఒక్క వైఎస్సార్ కుటుంబ సభ్యులు విజయవంతం చేయడానికి ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని కోరారు.

సంక్షేమ పథకాలపై అవగాహన అవసరం

చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు



నరసాపురం రూరల్: కాళీపట్నంలో జరిగిన గ్రామ సభలో మాట్లాడుతున్న చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు



నరసాపురం: కోటవద్దపాలెంలో ప్రగతి నివేదికను ఆవిష్కరిస్తున్న ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు



యలమంచిలి: బాడవలో వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేస్తున్న నాయకులు



పోడూరు: కొమ్ముచిక్కాలలో ప్రగతి నివేదికను ఆవిష్కరిస్తున్న నాయకులు



పాలకొల్లు అర్బన్: అరట్లకట్టలో ప్రగతి నివేదికను ఆవిష్కరిస్తున్న నాయకులు

నరసాపురం రూరల్: పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలు ఆర్థికంగా ఎదగాలంటే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎంగా కొనసాగాల్సిన అవసరం ఉందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. బుధవారం మొగల్తూరు మండలంలోని కాళీపట్నం పడమర గ్రామంలో జరిగిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత గ్రామ అభివృద్ధి సంక్షేమ బోర్డును ఆవిష్కరించిన ఆయన అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతీ పేద వారినీ గుర్తించి చేయూతనివ్వాలన్నదే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కవురు సీతామహాలక్ష్మి, కైలా సుబ్బారావు, గ్రామ సర్పంచ్ కవురు సావిత్రి, ఆదినారాయణ, సొసైటీ అధ్యక్షులు దొంగ నాగముని, మొటుపల్లి రామభాస్కరరావు పాల్గొన్నారు.

ఎల్బీచర్లలో..

వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా నరసాపురం మండలంలోని గ్రామంలో ఎల్బీచర్ల గ్రామ సచివాలయం వద్ద బుధవారం జరిగిన కార్యక్రమంలో జరిగిన సమావేశంలో ఏఎంసీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, దొంగ మురళీకృష్ణ తదితరులు ప్రగతి నివేదికను ఆవిష్కరించారు. అనంతరం వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో గుబ్బల భానుమూర్తి, కంచర్ల రామకృష్ణ, చినమిల్లి చందు, బొద్దు ఆశిష్‌కుమార్, సంగాని బాబూరావు, వడ్డికాసులు, పెచ్చెట్టి వినయ్, రాటాల రాము తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ పాలనలో ప్రతి గడపకూ లబ్ధి

నరసాపురం: వైఎస్సార్ సీపీ పాలనలో ప్రతీ గడపకూ ప్రభుత్వం నుంచి లబ్ధి చేరుతుందని ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. గత టీడీపీ పాలనలో మాదిరిగా జన్మభూమి కమిటీల చుట్టూ, పచ్చనేతల చుట్టూ కాళ్లు అరిగేలా తిరగకుండానే నేరుగా వలంటీర్ల ద్వారా ఇంటికెళ్లి పథకాలు అందిస్తున్నారని వివరించారు. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని బుధవారం పట్టణంలోని కొండాలమ్మ గుడి ఏరియా కోటవద్దపాలెం సచివాలయం పరిధిలోని 8, 9 వార్డుల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన సభలో ముదునూరి మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అన్నింటిని అమలు చేసి ఈ రోజు ధైర్యంగా ప్రజల్లో తిరగగలుగుతున్నామని చెప్పారు. 8,9 వార్డుల్లో రూ 22.60 కోట్లు ఖర్చుపెట్టామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ, మున్సిపల్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు బూసరపు జయ, కౌన్సిలర్లు బర్రి జయరాజు, కస్తూరి ఇందిరాదేవి, వైకేఎస్, సిర్రా కాంతమ్మ, జిల్లెళ్ల దిలీప్, నాయకులు గోరు సత్తిబాబు, వంగలపూడి జక్కరయ్య, చింతా శ్రీమహావిష్ణు, పాల్గొన్నారు.

జగనన్నతోనే సంక్షేమ రాజ్యం

యలమంచిలి: జగనన్నతోనే సంక్షేమ రాజ్యం సాధ్యమని కాపు కార్పొరేషన్ డైరెక్టర్ ఇలపకుర్తి లక్ష్మీ నరసింహారావు అన్నారు. బాడవ గ్రామ సచివాలయం వద్ద బుధవారం నిర్వహించిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ నాలుగున్నరేళ్లలో ఎలాంటి సిఫారసులకు, లంచాలకు తావులేకుండా అర్హతే ప్రామాణికంగా పథకాలు అమలు చేశారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రావూరి వెంకటరమణ బుజ్జి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పాతూరి బుచ్చిరాజు, పార్టీ గ్రామ కమిటి అధ్యక్షుడు వినుకొండ మాణిక్యాలరావు (చిన్న) నాయకులు ఇలపకుర్తి నరసింహారావు, వినుకొండ రవి, గవర చంద్రరావు, ఇంటి గంగాధరరావు, గెల్లు గణపతి, రాయి కృష్ణ, వినుకొండ బాలాజీ, గెల్లు చంద్రరావు పాల్గొన్నారు.

సంక్షేమ రాజ్యం జగనన్నతోనే సాధ్యం

పోడూరు: రాష్ట్రంలో పేద, సామాన్య ప్రజల సంక్షేమం సీఎం జగనన్న పాలనతోనే సాధ్యమని జెడ్పీటీసీ సభ్యుడు గుంటూరి పెద్దిరాజు అన్నారు. కొమ్ముచిక్కాల గ్రామంలో బుధవారం సచివాలయం వద్ద 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేశారు. సచివాలయం వద్ద ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, లబ్ధి వివరాలతో డిస్‌ప్లే ఏర్పాటు చేశారు. సభలో జెడ్పీటీసీ సభ్యుడు పెద్దిరాజు మాట్లాడుతూ అవినీతి, లంచగొండితనానికి తావులేని పారదర్శకమైన, స్వచ్ఛమైన పరిపాలన కావాలంటే సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పితాని సత్యనారాయణ(చిన్న), జేసీఎస్ కన్వీనర్ బళ్ల రాజశేఖర్, డీటీడీసీ బాబు, గుంటూరి చంటిరాజు, గ్రామకమిటీ అధ్యక్షుడు నాగరాజు బాలాజీవర్మ, జిల్లా కార్యదర్శి కొండేటి రవి, తానేటి సురేష్, వీరవల్లి దుర్గారావు, యరకరాజు పెద్దిరాజు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల వారధి సీఎం జగన్

పాలకొల్లు అర్బన్: దేశంలో ఏ రాష్ట్రంలోనూ అమలు చేయని విధంగా ప్రజలకు ఆర్థిక ఫలాలు అందించి సంక్షేమ పథకాలకు వారధిగా నిలిచిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలు మరలా సీఎంగా కోరుకోవాలని జెడ్పీటీసీ సభ్యుడు నడపన గోవిందరాజుల నాయుడు చెప్పారు. పాలకొల్లు మండలం అరట్లకట్ట గ్రామ సచివాలయ ఆవరణలో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజలకు అందించిన లబ్ధిని వివరించారు. కార్యక్రమలో సర్పంచ్ రుద్రరాజు శ్రీనివాసరాజు (వాసురాజు), నోడల్ అధికారి కె.మాణిక్య వైభవతి, పార్టీ మండల కన్వీనర్ విప్పర్తి ప్రభాకరరావు, ఎంపీటీసీ సభ్యుడు చింతపల్లి సాయిబాబు, అరట్లకట్ట, వాలమర్రు సొసైటీ అధ్యక్షులు ముదునూరి సూర్యనారాయణరాజు, వేండ్ర సింహాచలం, సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడు గుమ్మాపు పెద్దిరాజు, దిగమర్తి అబ్బులు, కర్రి జోగయ్య, ఏనుగుపల్లి చంద్రశేఖర్, మడికి విక్రమ్ పాల్గొన్నారు.

పెనుగొండలో...

పెనుగొండ: రాష్ట్రంలో పేదల జీవితాల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెలుగులు నింపారని, అందుకు ప్రతి ఒక్కరూ రాష్ట్రంలో సీఎంగా జగనే కావాలంటున్నారని ఆచంట ఏఎంసీ చైర్ ప్రర్సన్ చిల్లే లావణ్య అన్నారు. బుధవారం ఆచంట మండలం పెదమల్లంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆచంట మండల సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారామ్ మాట్లాడుతూ పేదల అభ్యున్నతికి సంక్షేమాన్ని అమలు చేస్తున్నా ఓర్వలేని ప్రతిపక్ష నాయకులు బురద జల్లుతున్నారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ దిరిశాల విజయలక్ష్మీ, ఏఎంసీ డైరక్టరు కొండేటి భవానీ ప్రసాద్, నక్కా శ్రీను, మోహన్, మాతా వినయ్, పార్టీ నాయకులు గంటి ఎర్రియ్య, సిర్రా శ్రీరామ్, జవ్వాది పరమేష్, పాల్గొన్నారు.

నడిపూడిలో..

పెనుగొండ మండలం నడిపూడిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కడలి బేబీ అన్నపూర్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి దంపనబోయిన బాబూరావు, సొసైటీ అధ్యక్షుడు కేశవరపు గణపతి, ఉప సర్పంచ్ పురిళ్ల శ్రీను, దేవస్థానం ఛైర్మన్ మల్లాది భాస్కర కామేశ్వరరావు, జిల్లా నాయకులు పోడూరి రామయ్య, కన్వీనర్లు సాక సుబ్రహ్మణ్యం,పలివెల శ్రీను, కాసాని శ్రీను, ఎంపీటీసీ చిన్నం ఏడుకొండలు పాల్గొన్నారు.

అవినీతి రహిత పాలనే జగన్ ధ్యేయం

పెనుమంట్ర: రాష్ట్రంలో అవినీతిరహిత పాలన అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌హన్‌రెడ్డిదేనని అదేబాటలో నడుస్తూ ఆచంట నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి పరిచిన ఘనత శ్రీరంగనాధరాజుదేనని పెనుమంట్ర ఎంపీపీ కర్రి వెంకట నారాయణరెడ్డి అన్నారు. బుధవారం మార్టేరు 2 సచివాలయ పరిధిలో జరిగిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం సర్పంచ్ మట్టా కుమారిరాము అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మార్టేరు గ్రామంలో మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు కృషితో రూ. 40.49 కోట్లతో వివిధ అభివృద్ధి , సంక్షేమ పథకాలు అమలు చేయడమే కాకుండా ఆయన సొంత నిధులతో మార్టేరు సెంటర్‌లో మూడు బస్‌షెల్టర్లు నిర్మించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ముందుగా వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేసి, అనంతరం సచివాలయం వద్ద ప్రగతి నివేదికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ వెలగల వెంకటరమణ, వైస్ ఎంపీపీ వాసంశెట్టి కిరణ్, మండలపార్టీ కన్వీనర్ గూడూరి దేవేంద్రుడు,గ్రామ కమిటి అధ్యక్షుడు చిర్ల సత్యనారాయణరెడ్డి, సచివాలయ కన్వీనర్ కొవ్వూరి చిన్నారెడ్డి, సొసైటీ అధ్యక్షులు అల్లం భాస్కరరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు కర్రి అనురాధ జోగిరెడ్డి, గుడిమెట్ల లక్ష్మణరెడ్డి, సొసైటీ మాజీ అధ్యక్షులు కొవ్వూరి బ్రహ్మేశ్వరరెడ్డి, యువజన నాయకుడు సత్తి సుబ్బారెడ్డి పాల్గొన్నారు.



పెనుగొండ: నడిపూడిలో వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు



పెనుమంట్ర: మార్టేరులో డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు

అభివృద్ధి, సంక్షేమంపై ప్రత్యేక దృష్టి



మట్లపాలెంలో సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

యలమంచిలి: అభివృద్ధి, సంక్షేమంపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టి పాలన సాగిస్తున్నారని రాష్ట్ర పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖా మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని కట్టుపాలెం గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని, సిమెంట్ రోడ్డును మట్లపాలెం గ్రామంలో గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, హెల్త్ క్లినిక్ భవనాన్ని దొడ్డిపట్లలో గ్రామ సచివాలయ భవనాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన నవరత్నాల పథకంలోని పథకాలకే పరిమితం కాకుండా అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేసిన ఘనత తమ ప్రభుత్వానిదన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు ఎంపీపీ రావూరి వెంకటరమణ బుజ్జి, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు మేకా శేషుబాబు, ఎస్సీ కమిషన్ సభ్యులు చెల్లెం ఆనంద ప్రకాష్, చింతలపూడి, దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గాల వైఎస్సార్ సీపీ పరిశీలకులు గుణ్ణం నాగబాబు, యడ్ల తాతాజీ, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పాతూరి బుచ్చిరాజు, మండల జేసీఎస్ కన్వీనర్ ఓదూరి భాస్కరరావు సర్పంచ్‌లు పొన్నమండ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సత్వరం నిర్మాణాలు ప్రారంభించాలి



ఆచంటలో కమ్యూనిటీ హాళ్లకు కేటాయించిన స్థలాలను పరిశీలిస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

పెనుగొండ: ఆచంటలో కమ్యూనిటీ భవన నిర్మాణాలు సత్వరం ప్రారంభించాలని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు ఆదేశాలు జారీ చేశారు. బుధవారం ఆచంటలో ఉప్పరలు, దేవాంగులు, నాయీ బ్రాహ్మణులు, విశ్వ బ్రాహ్మణులకు కేటాయించిన స్థలాలను పరిశీలించారు. దీంతో పాటు నటరాజ్ థియేటర్ వెనుక ఇందిరమ్మ కాలనీని పరిశీలించి రహదారులు, విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. మహిళలు విన్నవించుకొన్న సమస్యలను సత్వరం పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కోట సరోజినీ వెంకటేశ్వరరావు, ఉప సర్పంచ్ అద్దాల పెద్దిరాజు, గ్రామ అధ్యక్షుడు పెచ్చెట్టి సత్యనారాయణ, కుక్కల కిరణ్‌కుమార్, వేమన అప్పారావు, ద్వార పెద్దిరాజు, నిమ్మన సత్యనారాయణ, మన్నే మావోలు, అలజంగి శ్రీను, అరుపల్లి శ్రీను,పీఆర్ ఏఈ ఎన్ ఏడుకొండలు పాల్గొన్నారు.

నిర్ణీత గడువులో ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి

నరసాపురం రూరల్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న కాలనీలతో పాటు సొంత స్థలాల్లో ఇళ్ల నిర్మాణం చేపట్టిన వారంతా త్వరిత గతిన గృహ నిర్మాణాలు పూర్తి చేసేలా సిబ్బంది సమష్టి కృషి చేయాలని మండల ప్రత్యేక అధికారి వానపల్లి విజయలక్ష్మి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు, హౌసింగ్ సిబ్బంది సమావేశంలో ఆమె మాట్లాడారు. మండలంలోని 17 గ్రామ పంచాయతీల్లో వెరసి 327 గృహాల నిర్మాణం ప్రారంభించి వివిధ దశల్లో ఉన్నాయన్నారు. హౌసింగ్ డీఈ వెంకటేశ్వరరావు, ఎంపీడీవో బాబ్జిరాజు, ఈవోపీఆర్డీ నవీన్ కిరణ్, హౌసింగ్ ఏఈ ఫణీంద్ర పాల్గొన్నారు.

లబ్ధిదారులు త్వరితగతిన ఇళ్లు నిర్మించుకోవాలి



పోడూరులో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ డి.సుహాసిని

పోడూరు: జగనన్న కాలనీలో ఇళ్లస్థలాలు పొందిన లబ్ధిదారుల్లో ఇంకా ఇళ్ల నిర్మాణం ప్రారంభించని వారు త్వరితగతిన ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలని ఎంపీడీఓ డి.సుహాసిని పిలుపునిచ్చారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం వివిధ ప్రభుత్వ పథకాలపై ఎంపీడీఓ సుహాసిని, తహసీల్దార్ ఆర్‌వీ కృష్ణారావు మండలస్థాయి అధికారులు సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. హౌసింగ్, జగనన్నకు చెబుదాం, పీఎం విశ్వకర్మ, స్వమిత్వ, వికసిత్ భారత్ తదితర పథకాలపై ఎంపీడీఓ, తహసీల్దార్ చర్చించి సిబ్బందికి సూచనలిచ్చారు. కార్యక్రమంలో ఈఓపీఆర్‌డి ఎం.బలరామరాజు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లకు అవగాహన



దిగమర్రు సెంటర్‌లో ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న ఇన్‌చార్జ్ డీఎస్పీ జీవీఎస్ పైడేశ్వరరావు

పాలకొల్లు అర్బన్: ఆటోలో పరిమితికి మించి ప్రయాణీకులకు ఎక్కించుకున్న వాహనాలను నడిపే ఆటో డ్రైవర్లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నరసాపురం ఇన్‌చార్జ్ డీఎస్పీ జీవీఎస్ పైడేశ్వరరావు హెచ్చరించారు. పాలకొల్లు మండలం దిగమర్రు సెంటర్‌లో ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. అలాగే మద్యం సేవించి, సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలను నడిపి ప్రమాదాలకు గురికావద్దని సూచించారు. అలాగే మోటార్ సైకిళ్లపై ప్రయాణించేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. పాలకొల్లు రూరల్ సీఐ కె సతీష్, రూరల్ ఎస్సై ఎస్.శ్రీనివాస్, సర్కిల్ పరిధిలోని ఎస్సైలు పాల్గొన్నారు.

ఐదు దశాబ్దాల కలకు శాశ్వత పరిష్కారం



తూర్పుపాలెంలో భూహక్కు పట్టాలను పంపిణీ చేస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

పెనుగొండ: ఐదు దశాబ్ధాలుగా భూహక్కు కోసం పోరాడతున్న రైతన్నలకు శాశ్వత పరిష్కారం లభించిందని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. బుధవారం తూర్పుపాలెంలో అయోధ్యలంక, కరుగోరుమిల్లి, పెదమల్లం, కోడేరు, సిద్ధాంతం, పోడూరు, ఇలపర్రులకు చెందిన ఏ క్లాస్, బీ క్లాస్, ఎస్సైన్డ్ పట్టాలను పంపిణీ చేశారు. అయోధ్యలంకలో 99.32 ఎకరాలకు 230 మంది లబ్ధిదారులకు, కరుగోరుమిల్లిలో 11.51 ఎకలరాలకు 24 మంది లబ్ధిదారులు, పెదమల్లంలో 310.98 ఎకరాలకు 362 మంది లబ్ధిదారులకు, కోడేరులో 73.31 ఎకరాలకు 103 మంది లబ్ధిదారులకు సిద్ధాంతంలో 220 ఎకరాలకు 197 మందికి, ఇలపర్రులో 37 మందికి భూహక్కు పట్టాలు పారదర్శకంగా పార్టీలకతీతంగా అందించినట్లు తెలిపారు. వరదల సమయంలో రైతులు ఆవేదన వ్యక్తం చేయడంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లడంతో స్పందించి బృహత్తర కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తం గా అమలు చేసి భూ సమస్యలు పరిష్కరించారన్నారు. రైతులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో ఆచంట ఏఎంసీ చైర్‌పర్సన్ చిల్లే లావణ్య, పెనుగొండ మండల సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షురాలు దండు పద్మావతి, పెదమల్లం సర్పంచ్ దిరిశాల విజయలక్ష్మీ, పెనుగొండ మండల ఉపాధ్యక్షుడు పులిదిండి వె ంకటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు చిన్నం ఏడుకొండలు,కంచుస్తంభం శ్రీను. ముత్యాల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను ప్రోత్సహించవద్దు



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న తహసీల్దార్ సీహెచ్ పెద్దిరాజు

పాలకొల్లు అర్బన్: చర్చిలు, మసీదులు, ఆలయాల్లో లేదా కల్యాణ మండపాల్లో బాల్య వివాహాలు చేసినా, వాటిని ప్రోత్సహించినా చట్ట ప్రకారం శిక్షార్హులవుతారని తహసీల్దార్ సీహెచ్ పెద్దిరాజు చెప్పారు. పాలకొల్లు తహసీల్దార్ కార్యాలయంలో ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో చర్చి పాస్టర్లు, మసీదు ఇమామ్‌లు, పురోహితులకు బాల్య వివాహాల నిరోధంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రతి ఆడపిల్ల చదువుకునే అవకాశం కల్పించాలన్నారు. అలాగే చర్చి, మసీదు, దేవాలయాలకు వెళ్లే ఆడపిల్లలను లైంగిక వేధింపులకు గురి చేసేవారిపైనా, ఆడపిల్లలను ఆటపట్టించేవారిపై పురోహితులు, పాస్టర్లు, ఇమామ్‌లు ఓ కంట కనిపెట్టాలని సూచించారు. పాస్టర్లు విల్సన్‌బాబు, ఎం.జోసఫ్ పాల్గొన్నారు.

అభివృద్ధిని అడ్డుకోవద్దు

యలమంచిలి: చించినాడ గ్రామంలో గత 50 ఏళ్లలో జరగనటువంటి అభివృద్ధి పనులు గడచిన నాలుగున్నరేళ్లలో జరుగుతుంటే జీర్ణించుకోలేని సీపీఎం నాయకులు అభివృద్ధి పనులపై ఫిర్యాదులు చేయడం సమంజసం కాదని సర్పంచ్ దంగేటి రాజమణి, ఎంపీటీసీ సభ్యురాలు నల్లి సంధ్యారాణి, పెదపేట మండల పరిషత్ స్పెషల్ పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ నల్లి రజనీలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం వారు ఒక ప్రకటన విడుదల చేశారు. చించినాడ గ్రామం 50 ఏళ్లుగా సీపీఎం పాలనలో ఉందని పేర్కొన్నారు. అయినా గ్రామానికి డంపింగ్ యార్డు, దళితుల శ్మశానవాటిక, ఇళ్ల స్థలాల సమస్య తీరలేదన్నారు. వీటి పరిష్కారానికి కృషి చేస్తుంటే సీపీఎం నాయకులు ఫిర్యాదులు, అనవసర ఆందోళనలు చేసి అభివృద్ధిని అడ్డుకుంటున్నారని వారు మండిపడ్డారు. అభివృద్ధి, సంక్షేమం జరిగితే తమ ఉనికిని కోల్పోతామనే భయంతోనే సీపీఎం నాయకులు అనవసర రాద్ధాంతం చేస్తున్నారని వారు విమర్శించారు. ఇకనైనా ఇలాంటి వైఖరి విడనాడి అభివృద్ధి పనులకు సహకరించాలని వారు హితవు పలికారు.

జువైనల్ హోమ్‌కు అత్యాచార నిందితుడు

ఉండి: మండలంలోని ఓ గ్రామంలో బాలికపై అత్యాచార ఘటనపై నమోదైన పోక్సో కేసులో నిందితుడిని ఏలూరు జువైనల్ జడ్జి ఎదుట బుధవారం హాజరు పరిచినట్లు, అనంతరం అతనిని జువైనల్ హోమ్‌కు తరలించారని ఆకివీడు సీఐ కె.సత్యనారాయణ తెలిపారు. కేసు మంగళవారం నమోదు అయ్యింది. బాలికపై అత్యాచారం జరిగిన సమయంలో నిందితుడు మైనర్ కావడంతో జువైనల్ జడ్జి ఎదుట హాజరుపరచినట్లు సీఐ తెలిపారు.